RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 237 పేజీలు - 08 ఆదివారం 20 జులై 2025

## స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 19 :** 10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాధ ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధుర నగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రిజ్వాన్ ప్రమాదవశాత్తూ కిందపడ్డడా.. లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.



## హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ - సిఎం రేవంత్ హాజరు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 19 :** తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ మిగతా2లో...



## కులగణనతో బిసిల అభ్యున్నతి..

# సామాజిక న్యాయం

- తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా సిఎం అభివర్ణన
- ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 19 :** రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ- ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ-.. కొత్త పాలసీలతో పాటు- ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. మిగతాది 2లో...

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

### ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే

### ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి



2లో

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్



2లో

## 2026 నాటికి కాజీపేటలో

# రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

- 750 కోట్లతో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్
- శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి






**తొలి అక్షరం/హనుమకొండ, జూలై 19 :** ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. మిగతా2లో...



## ఫోన్ ట్యాపింగ్ కేసు

### - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 19 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ మిగతా2లో...

## భారీ వర్షాలతో అప్రమత్తంగా

# ఉండాలి

### హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన



2లో

## హుజూరాబాద్

# అనేక త్యాగాలకు అడ్డా ...

- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
- ఇక నుంచి స్ట్రేట్ ఫైట్..నో స్ట్రీట్ ఫైట్
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 19 :** హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని మిగతా2లో...

## ఏపీ మద్యం స్కామ్..

## వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్..!



2లో



## జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద.. 23 గేట్లు ఎత్తివేత

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,జూలై 19 :** జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో అధికారులు ప్రాజెక్టు 23 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.22 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తున్నది. ఇందులో స్పిల్‌వే ద్వారా మిగతా2లో...

# కులగణనతో బిసిల అభ్యున్నతి..సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయ పడింది.రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ– ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు– డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ– అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ– సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు–ంది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు– రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు–ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ– చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు–ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ– డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు– ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగు పరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

- ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 19 :ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ– సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ– సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ– సభ్యులు సూచించారు.సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు– అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ– సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా ...

(మొదటి పేజీ తరువాయి)

ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్టేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయ లేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యా లయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద.. 23 గేట్లు ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

89,976 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,749 క్యూసెక్కులు, నెట్టెంపాటు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌కు 1400 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.ఇక జూరాల ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 318.51 మీటర్లు కాగా ప్రస్తుతం 317.420 మీటర్లు ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గాను ఇప్పుడు 7.498 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

# కార్ల షోరూమ్‌లోకి వరద

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై19:భారీ వర్షంతో రసూల్‌పురలోని పైగా కాలనీ విమాన నగర్‌లో వరద బీభత్సం సృష్టించింది. ఓ కార్ల షోరూమ్‌లోకి 4 అడుగుల మేర వరద చేరింది. దీంతో అందులో పనిచేస్తున్న సుమారు 30 మంది సిబ్బంది చిక్కుకున్నారు. తమను రక్షించాలని పోలీసు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూమ్ సిబ్బంది సమాచారం ఇచ్చారు. హైడ్రా బృందం రంగంలోకి దిగి షోరూమ్ వెనుక వైపు నుంచి వారిని తరలించారు. బోట్ల ద్వారా వారిని బయటకు తీసుకొచ్చారు.

# హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)



హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ– ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్



తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 19 :జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు– తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు– సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి


- హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన



తొలి అక్షరం/సిద్దిపేట,జూలై19: హైదరా బాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు– చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఏపీ మద్యం స్కామ్..

## - వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్..!



తొలి అక్షరం/విజయవాడ,జూలై 19 : ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అయ్యారు. మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు పోలీసులు. అరెస్ట్‌పై ఎంపీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిన సిట్ అధికారులు.. కోర్టుకు హాజరుపరిచే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్‌రెడ్డి ఏ–4 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు శనివారం మిథున్ రెడ్డిని విచారణకు పిలిచి దాదాపు ఐదు గంటలకు పైగా విచారించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నించినట్లు– తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్లారు. 300 పేజీలతో కూడిన ఈ చార్జ్‌షీట్‌లో 100కు పైగా నివేదికలు పొందిపరిచినట్టు– సమాచారం. రూ.62 కోట్లు– సీజ్ చేసినట్టు– సిట్ అధికారులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్టు– తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ 268 మంది సాక్షులను సిట్ విచారించినట్లు– తెలుస్తోంది. ఇలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి, 2019–2024 మధ్య ÷ూఈ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,200 కోట్ల అక్రమాలకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఎంపీ మిథున్ రెడ్డితో కలిపి ఇప్పటి వరకు 12 మంది అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకూ మొత్తం 33 మందిపై ఆరోపణలు ఉండగా, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి వంటి వాళ్లు ఇంకా అరెస్ట్ కాలేదు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నందున త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది.

# బాలల హక్కులు పరిరక్షణ సమితి పోస్టర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్ మహేందర్ ఎస్ఐ క్రాంతి కిరణ్

పెద్దవంగర జులై 19 (తొలి అక్షరం): తెలంగాణ రాష్ట్రంలో స్వచ్ఛందంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం విశేష కృషి చేస్తున్న బాలల హక్కులు పరిరక్షణ సమితి చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, సీ.ఆర్.పీ.ఎఫ్. యొక్క పోస్టర్ ను శనివారం మండల కార్యాలయంలో తహసీల్దార్ మహేందర్ ఎస్సై క్రాంతి కిరణ్ సంయుక్తంగా ఆవిష్కరించారు.తదనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మార్వో మహేందర్ మాట్లాడుతూ, బాలలు ఎదిగే వయసులో తల్లిదండ్రులుగానీ, కుటుంబ సభ్యులుగానీ, తోటి మిత్రులు, సహచరులుగానీ, పరిసర సమాజ సభ్యులుగానీ ఎంతో సంయమనంతో, క్రమశిక్షణతో, జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పిల్లలు తమ చుట్టు ప్రక్కల నెలకొన్న వాతావరణాన్ని, పరిస్థితులను, సంఘటనలను, చర్యలను పరిశీలిస్తూ, అనుకరిస్తూ, అనుసరిస్తూ పెరుగుతారని, అలాంటి సమయాల్లో, సందర్భాల్లో వారు దృఢమైన మనస్తత్వంతో ఉన్నతమైన ఆలోచనలతో, గొప్ప వ్యక్తిత్వంగల, బాధ్యతగల పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉన్న నేపథ్యంలో సమాజం యొక్క పాత్ర క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని కాబట్టి అందుకు మనమందరం మన వంతుగా పూర్తి సహాయ సహకారాలను చిత్తశుద్ధితో అందించాలని ఆయన కోరారు.ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, బాలల హక్కులు పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఫోరంకు స్టేషన్ పరిధిలో మా పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం ఉంటుందని, బాలబాలికలపై అక్రమంగా, అనైతికంగా ఎలాంటి దుర్చర్యలు,



దుర్ఘటనలు, అకృత్యాలు జరిగినా అందుకు బాధ్యులైన వారు ఎంతటివారైనా కఠినంగా వ్యవహరించి, తగిన శిక్ష పడేటట్లు చూడాల్సివస్తుందని, కాబట్టి అలాంటి ఆలోచనలు చేసేవారు ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని హెచ్చరించారు.చట్ట ప్రకారం 18సం.ల లోపు పిల్లలందరూ బాలలేనని, పటిష్టమైన దేశ భవిష్యత్తు బాలబాలికలపైననే ఆధారపడి ఉన్నందున భారత రాజ్యాంగం ఆ బాలలకు కూడా ఎన్నో హక్కులను కల్పించిందని, వాటిని అతిక్రమించిన వారందరూ శిక్షార్హులేనని క్రాంతి కిరణ్ అన్నారు. 14సం.ల లోపు పిల్లలందరూ వారికి అందుబాటులో ఉన్న ఏదో ఒక పాఠశాలలో చదువుకుంటూ ఉండాలని, అలా కాకుండా వేరే ఎక్కడో ఒకచోట ఏదో ఒక పని చేసుకుంటూ ఉండకూడదని ఆయన వివరించారు. అలాంటి పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకున్నా, పనిలో పెట్టుకున్న వారితో పాటుగా, పెట్టించిన వారు కూడా తగిన శిక్షను అనుభవించవలసి వస్తుందని ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. ఫోరం స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలు ఎవరైనా, మీకెవరికైనా ఎక్కడైనా బడికి పోకుండా, ఇతర పనులు చేస్తూ కనిపిస్తే వెంటనే మాకు తెలియజేస్తే, అలాంటి పిల్లలకు తగు విధమైన భద్రత, మనుగడ ఏర్పాట్లు చేయబడతాయని చెప్పారు. బాలల హక్కుల పరిరక్షణ కోసమైతేనేమి, బాలబాలికలపై జరిగే అకృత్యాలను నియంత్రించడం కోసమైతేనేమి చూసిన, గమనించినా, మీ దృష్టికి వచ్చినా, ఉచితమైన టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1098 కు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, అలా చేసిన, చేయించిన వారి వివరాలు కూడా ఇతరులెవ్వరికీ తెలియకుండా గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.విధి వంచిత, అనాథ, నిస్సహాయ బాలల సంక్షేమం, యోగ క్షేమాలు, ఆరోగ్యం, చదువు, ఎదుగుదల కోసం మన సమాజం లోని ప్రతిఒక్కరం తమ వంతుగా ఎంతో కొంత సహకరించాలని దొనికెన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప రెడ్డి, మండల కార్యాలయ సిబ్బంది, ఆర్ ఐ లస్కర్. పోలీసు శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పి విజయ



తొలి అక్షరం/దంతాలపల్లి జులై19: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల నూతన ఎంపీడీవోగా శనివారం రోజు పదవి బాధ్యతలు స్వీకరించిన పి విజయ, గతంలో మరిపెడ మండల ఎంపీడీవో గా పని చేస్తూ బదిలీపై దంతాలపల్లి మండలానికి నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయం అధికారులు, సిబ్బంది, నూతన అధికారికి స్వాగతం పలికారు.నూతన ఎంపీడీవో పీ విజయ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సంపేట శాసనసభ్యులు దొంతిని కలిసిన రజక సంఘం నాయకులు



తొలి అక్షరం/నెక్కొండ జూలై 19: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన రజక సంఘం నాయకులు, బాధ్యులు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారి యొక్క ఆరాధ్య దైవం మడేలయ్యా ఆలయ నిర్మాణం,అదేవిధంగా తొలి దశ తెలంగాణ, ఉద్యమ కారిణి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రజక సంఘ సభ్యులు కోరిన ఉద్దేశించి మాట్లాడుతూ,వారి యొక్క విన్నపం పట్ల సానుకూలంగా స్పందించడం జరిగింది.

# అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలకు నిధుల మంజూరుపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రి సీతక్కను కోరారు



పెద్దవంగర, జులై 19(తొలి అక్షరం): మండలంలో నిర్మాణంలో ఉన్న ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయ భవనాలు తుది దశకు చేరుకున్నప్పటికీ నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సంబంధిత భవనాల నిర్మాణాన్ని పూర్తిచేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరుతూ పాలకుర్తి శాసన సభ్యురాలు శ యశస్విని రెడ్డి రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క గారిని నేడు హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పెద్దవంగర మండలంలో ప్రభుత్వ సేవల బలపరిచే క్రమంలో ఈ భవనాలు పూర్తి కావడం ఎంతో అవసరం. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించాలంటే ఆధునిక భవన సదుపాయాలు తప్పనిసరి. ఇటీవలి కాలంలో భవన నిర్మాణం నిలిచిపోవడంతో అధికారులు కూడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు.మంత్రి సీతక్క ఈ వినతిని సానుకూలంగా పరిశీలిస్తూ, సంబంధిత శాఖలతో చర్చించి అవసరమైన నిధులు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా...

- బాధితుల కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు

**పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డి**





పెద్దవంగర జులై 19(తొలి అక్షరం): మండలం లోని ఆర్ సి తండ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ వెంకన్న ఇటీవల ఆక్సిడెంట్ అవ్వగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఎవరైనా ప్రమాదం జరిగితే వెంటనే స్పందించి వారికి మా సహాయ సహకారం అందించడం మా బాధ్యత అని అన్నారుఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హుమ్యు నాయక్. మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్. ఉపాధ్యక్షులు రంగు మురళి. ప్రధానకార్యదర్శి పొడిశెట్టి సైదులు. గోపాల్ నాయక్. రవీందర్ రెడ్డి. శ్యామ్. వేణు. నగేష్. పూర్ణచందర్., మహిళ నాయకులు చీలుక దేవేంద్ర., యువజన నాయకులు, బిసు హరికృష్ణ.సోషల్ మీడియా నాయకులు, సమ్మయ్య. మండలం సీనియర్ నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదు





తొలి అక్షరం/పాపన్నపేట జులై 19: ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం పాపన్నపేట మండల పరిధిలోని అరికెలలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నిరుపేదలను పట్టించుకున్న పాపాన పోలేదని, కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని దుయ్యబడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నాయకులు శ్రీకాంతప్ప, నరేందర్ గౌడ్, జనార్ధన్ రెడ్డి, విక్కీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం కోసమే పోలీసు వ్యవస్థ

- నో బ్యాగ్ డే సందర్భంగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్





తొలి అక్షరం/పాపన్నపేట,జులై 19: పోలీసు వ్యవస్థ అనేది సమాజం హితం కోసం పనిచేస్తుందని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నో బ్యాగ్ డే పురస్కరించుకొని పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని విభాగాల గురించి, వారి విధుల గురించి వివరించారు. పిర్యాదుదారులు వస్తే ఎలా వ్యవహరిస్తారు , ఎస్సై విధులు ఎన్ని రకాలుగా ఉంటాయి ,పోలీస్ వ్యవస్థ సమాజం కోసం ఎలా పని చేస్తుంది తదితర విషయాల గురించే కాకుండా సైబర్ నేరాల నుండి ఎలా రక్షించు కోవాలి, రోడ్డు ప్రమాదాల పాడిన పడకుండా ఏలాంటి జాగ్రత్తలు పాటించాలి తదితర విషయాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యే రీతిలో వివరించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశం ఉపాధ్యాయులు , అంజా గౌడ్ , ప్రవీణ్, భట్టు నాగరాజు ,నింగప్ప ,మోహన్ రావు ,రమేష్ , శ్రీహరి , శ్రవణ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# చలో గన్‌పార్క్‌ను విజయవంతం చెయ్యండి

- అమర వీరులకి ఘనంగా నివాళులర్పించిన

**మహబూబాబాద్ జిల్లా ఉద్యమకారులు..**

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 19: కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ 22వ తేదీ మంగళవారం హైదరాబాదులోని అసెంబ్లీ దగ్గరలో ఉన్న గన్ పార్క్ కు ఉద్యమకారులందరూ కూడా తరలిరావాలని కోరుతూ మహబూబాబాద్ పట్టణంలోని అమర వీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, రాష్ట కార్యదర్శులు, కండగట్ల జయ, సోమారాపు వీరాస్వామి, మాట్లాడుతూ ఈ నెల 22 వతేదిన హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద జరిగే తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా లోని 18 మండలాల ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కాంగ్రెస్ మీనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని,1.ప్రతి ఉద్యమకారుని గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన కమిటీ వేయాలి.2. ప్రతి ఉద్యమకారునికి 250. గజాల స్థలం ఇవ్వాలి.3. జార?ండ్ తరహాలో ప్రతి ఉద్యమకారునికి ప్రతి నెల 25 వేల పెన్షన్ అందించాలి.4. ప్రతి ఉద్యమకారుని గుర్తింపు కార్డుతో పాటు,ఉచిత బస్సు రైల్వే సౌకర్యాలు కల్పించాలి.5. పదివేల కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డునే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్షులు అడిదేల వీరబద్రం, దండెం వెంకన్న, షేక్ కయూమ్, ఎండి కాషీం, బీమానపల్లి యాదగిరి, బాలమల్లు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేటలో రైళ్లు ఆపాలని కేంద్రం మంత్రికి వినతి



తొలి అక్షరం/రామన్నపేట జూలై 19: ఆలేరు రైల్వే స్టేషన్ కు విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ ని కలిసి రామన్నపేట రైల్వే స్టేషన్లో నారాయణద్రి ఎక్స్ప్రెస్ ను నిలుపాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య వినతి పత్రం అందజేశారు తిరుపతికి వెళ్లే భక్తులకు హైదరాబాదుకు వెళ్లే ఉద్యోగులకు విద్యార్థులకు ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కరోనాకు ముందు నారాయణాద్రి ఎక్స్ప్రెస్ ఆగేదని మంత్రి కి తెలియజేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ గౌడ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గాపతి లక్ష్మీనారాయణ గౌడ్ పాల్గొన్నారు

# గుడ్ల నరేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా పూల మాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. హాజరై ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన గుడ్ల నరేష్ కుమార్.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే దొంతి



తొలి అక్షరం/నెక్కొండ జూలై 19: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన అలంకాని పేట గ్రామస్తుడికి నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవ రెడ్డి చేతుల మీదుగా,నెక్కొండ మండలం,అలంకనిపెట్ గ్రామ నివాసి కి"శే చీకటి యాకయ్య గత సంవత్సరం సద్దుల బతుకమ్మ రోజు అనుకోకుండా కరెంట్ షాక్ తగిలి మృతి చెందడం జరిగింది. వారి మరణ ఎక్సగ్రేషియా 5లక్షల చెక్కు శ్రీమతి లత వైఫ్ ఆఫ్ యాకయ్య కి ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మండల ప్రజా ప్రతినిధులు, డిఈ/ నర్సంపేట పీ.తిరుపతి ఏ డి ఈ /నెక్కొండ శ్రీధర్, మరియు ఏ ఈ నెక్కొండ చిరంజీవి గ్రామ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇడంపాక ప్రకాశం, మండల్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకుల ఉప్పలయ్య లు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగున్ని తక్షణమే అరెస్ట్ చేయాలి

- షాద్ నగర్‌లో స్నేహపురిత వాతావరణం నెలకొల్పాలి
- బీఆర్ఎస్ యువనాయకులు గుండు అశోక్



తొలి అక్షరం/షాద్ నగర్, జులై 19: షాద్ నగర్ పట్టణానికి చెందిన జర్నలిస్ట్ కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ యువనాయకులు గుండు అశోక్ పోలీసులను కోరారు. మీడియా వ్యక్తులకు సంబంధించిన ఆస్తులపై దాడులు పాల్పడడం హేయమైన చర్య అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడి చేయడం అప్రజాస్వామికమని, జర్నలిస్ట్ కారు అద్దాలను ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరో మారు ఈ తరహా ఘటనలు షాద్ నగర్ నియోజకవర్గంలో చోటు చేసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణం నెలకొల్పాని కోరారు.

## యాదగిరిగుట్ట పట్టణంలో హెల్మెట్లు పంపిణీ

- సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బీర్ల శంకర్
- ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్న బీర్ల శంకర్ మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## కోమలి కళాసమతి నల్లగొండ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేకు సత్కారం



తొలి అక్షరం/రామన్నపేట జులై 19: ఈనెల 15,16,17 తేదీల్లో.. స్థానిక చిన వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో విజయవంతంగా,జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి నాటకోత్సవాలకు.. తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు గాను... నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కి.. కోమలి కళా సమితి తరపున.. బక్క పిచ్చయ్య మంచిరాజు లక్ష్మి నరసింహారావు . వారి నివాసనికి వచ్చేసి మెమెంటో తో సత్కరించారు.ఈసందర్భంగా కంచర్ల... తాను అనివార్య కారణాలవల్ల నాటకోత్సవాలకు.. రాలేక పోయానని.. నాటకోత్సవాలు విజవంతంగా ప్రదర్శించినందుకు కోమలి కళా సమితివారిని అభినందించారు... పట్టణం లో మంచి ఆడిటోరియం లేక రంగస్థల కళాకారులకు ఇబ్బంది జరుగుతుందని...నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా స్థలాన్ని ఎంపిక చేసి.. 93.40 కోట్లతో నల్లగొండ కళాభారతి కి. నిధులు మంజూరి చేసారని, కేటీఆర్ శంఖుస్థాపన చేసారని.... ప్రస్తుత ప్రభుత్వం కళాభారతి పట్ల నిర్లక్ష్య ధోరణి విడ నాడి... కళాభారతి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలనీ కోరారు.నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్.. వెంట ఉన్నారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తతే రక్ష
- కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి అభినవ్



తొలి అక్షరం/షాద్ నగర్, జులై 19: కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి అభినవ్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అంటూ పలు సూచనలు విద్యుత్ ప్రమాదాలతో ప్రజలు, రైతులు, మూగ జీవాల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. వానాకాలం సందర్భంగా గాలివానకు విద్యుత్ స్తంభాలు విరిగిపడడం, విద్యుత్ వైర్లు తెగిపడడం, తీగలు కిందకు వాలిపోవడంతో విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. రైతులు ఇప్పటికే జోరుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వ్యవసాయ బావుల మోటార్లు, స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజలు పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చని తెలుపుతున్నారు.షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేశారు.

## ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రైవేటు లైసెన్స్ సర్వేయర్ల ఫీల్డ్ వర్క్



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 19: భూభారతి చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో భూసమస్యల పరిష్కారానికి ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. పాలిటెక్నిక్, ఐటీఐ సివిల్, బీటెక్ అభ్యసించిన వారికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించి జిల్లాల వారీగా అర్హులను గుర్తించి 50 రోజుల పాటు శిక్షణ అందిస్తోంది. ప్రస్తుత మండల సర్వేయర్లు అభ్యర్థులకు బోధిస్తున్నారు. శిక్షణలో భాగంగా రెండు పరీక్షలు, ఒకటి ఫీల్డ్ పరీక్షలు నిర్వహిసంచారు. శిక్షణ కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంది. తరగతి గదుల్లో థియరీ, క్షేత్రస్థాయిలో శిక్షణ పొందిన అభ్యర్థులకు మూడు రోజులు పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి లైసెన్స్ జారీ చేయాలని అధికారులు భావిస్తున్నారు.పరీక్షలుమూడు రోజులు నిర్వహించడం జరుగుతుంది.ఈనెల 26 నాటికి 50 రోజుల శిక్షణ ముగుస్తుంది.శిక్షణలో అభ్యర్థులకు నిర్వహించిన పరీక్షను పర్యవేక్షిస్తున్న ఏడీ నరసింహ మూర్తి 27, 28, 29 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు థియరీలో పరీక్ష ఉంటుంది.మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్లాటింగ్, కాలిక్యులేషన్ కి పరీక్ష నిర్వహిస్తారు. 28, 20 తేదీల్లో క్షేత్రస్థాయికి అభ్యర్థులను తీసుకెళ్లి కొంత భూ విస్తీర్ణం అప్పగించి కొలత వేసి ప్లాటింగ్ చేయటం, అనంతరం కాగితాలపై ప్లాటింగ్, కాలిక్యులేషన్ చేసే పరీక్ష నిర్వహించనున్నట్లు మానుకోట జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ నరసింహ మూర్తి తెలిపారు. అభ్యర్థులను పరీక్షలకు అనుమతించటం, తదనంతరం ఎంపిక, వారిని మండలాల వారీగా ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు అందాల్సి ఉందన్నారు. మానుకోట జిల్లాలో 203 మంది దరఖాస్తులు సమర్పించగా 180 మంది తమ పేర్లను శిక్షణ కేంద్రాల్లో నమోదు చేసుకున్నారు. వీరిలో 150 మంది రోజువారీ శిక్షణకు హాజరవుతున్నారు. మానుకోట జిల్లాలోని అభ్యర్థులకు మానుకోట జిల్లా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు 27, 28, 29 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రకటనల ప్రకారం ప్రతి మండలానికి ఐదు నుంచి ఆరుగురు కొత్త ప్రైవేట్ సర్వేలను తీసుకోని ప్రతి మండలానికి నియమించనున్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానం

- షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల




తొలి అక్షరం/షాద్‌నగర్, జూలై 19: షాద్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కమల తెలిపారు. ఆసక్తిగల, అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 23, 2025లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్, సెరికల్చర్, తెలుగు, జువాలజీ సబ్జెక్టులలో ఒక్కొక్క ఖాళీ ఉందని, ఇంగ్లీష్ సబ్జెక్టులో రెండు ఖాళీలు ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో పీజీలో కనీసం 50% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, ఇతర అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో పీజీలో కనీసం 55% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. Ph.D, NET, SLET, SET అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 23, 2025లోగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, షాద్‌నగర్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 24న హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌఖిక పరీక్ష (ఇంటర్వ్యూ) నిర్వహించబడుతుందని,ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం సూచించారు.

## 23న విద్యాసంస్థలు బందుకు జయప్రదం చేయండి: ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ




తొలి అక్షరం/షాద్ నగర్, జులై 19: రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న విద్యాసంస్థల బందు పిలుపు నిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ పాల్గొని మాట్లాడారు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.బకాయి ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సుమేర్ కార్యదర్శి,శివశంకర్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 19: మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి వారితో ముచ్చటించారు, ప్రభుత్వ కల్పించిన డైట్ మెనూ ప్రకారం సుచి శుభ్రమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని,పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, వసతి గృహంలోని పరిసరాలను నిత్యం సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు,పిల్లల యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు,వినూత్నమైన డిజిటల్,ఏఐ ద్వారా ప్రతి సబ్జెక్టులో అర్థమయ్యే రీతిలో అభ్యసన సామర్థ్యాలు సాధించేలా అర్థవంతంగా బోధన చేయాలినీ తెలిపారు, కలెక్టర్ వెంట స్థానిక తాసిల్దార్ విజయ, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## ఆలేరు రైల్వే స్టేషన్‌లో ఆగిన రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో బిజెపి నాయకుల కోరిక మేరకు ఆగిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని పట్టణ అధ్యక్షులు నందగంగేష్ అధ్యక్షతన మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డిల ఆధ్వర్యంలో పలు సమస్యలు అయినా ఆలేరు రైల్వే అండర్ పాస్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి, గుండ్ల గూడెం గేటు వద్ద అండర్పాస్ మంజూరు చేయాలని జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ గౌడ్ విన్నవించగా కేంద్ర మంత్రి వెంటనే మంజూరు చేయడం హర్షినియం. అలాగే ఆలేరు రైల్వే స్టేషన్లో పలు రైళ్లను ఆపాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. వారికి హృదయపూర్వక అభినందనలు ప్రజా సమస్య ఏదైనా ప్రజలకు అభివృద్ధి సంక్షేమం మంచి చేయడమే బిజెపి సంకల్పం అందుకు నిదర్శనం కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు చిరిగే శ్రీనివాస్, మాజీ టౌన్ అధ్యక్షుడు బడుగు జాంగీర్, మాజీ మండల అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, గుంటుపల్లి సత్యం, కళ్లెం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దొంతు భరత్, కౌన్సిల్ మెంబర్ మహేష్ గౌడ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు మహేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన పేదలకు ఉండటానికి ఇల్లు అందించడమే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19:** యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూర్ మండలం కేంద్రంలో ఎంపీడీఓ ఆఫీస్ లో ప్రజా పాలనలో సాగుతున్నటువంటి ప్రజా ప్రభుత్వంలో నిజమైన పేదలకు ఉండటానికి ఇల్లు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసే కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా విచ్చేసి లబ్దిదారులకు మంజూరి పత్రాలు అందజేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, బాలెంల సైదులు మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, శ్రీనివాస్ రెడ్డి, గోలి రాంరెడ్డి,బాలెంల సురేష్, డప్పు వెంకన్న, గూడెపు హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాలు నరకానికి నిలయాలా..?

- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19:** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో ఉన్నటువంటి బీసీ గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా శనివారం రోజు రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వర్షిత్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కలిసి చౌటుప్పల్ వద్ద ఉన్న తూప్రాన్ పేట్ బిసి గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది. ఇటీవల కాలంలో ఐదో తరగతి చదువుకునే విద్యార్థిని సంధ్య అనే అమ్మాయి ఇదే పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న ఘటన గూర్చి పాఠశాలలోని ప్రిన్సిపాల్ మరియు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 300 పైచిలుకు గురుకులాలలో అనేక రకాల సమస్యలను పరిష్కారం చేయాలనీ భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలపడం జరిగింది. ఇటీవల కాలంలో వివిధ గురుకులాలలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం పట్ల భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆందోళన వ్యక్తం చేస్తుంది. విద్యార్థుల ఆత్మహత్యల వెనుక గల కారణాలను ప్రభుత్వం పరిశీలించాలని వెంటనే ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి గురుకుల పాఠశాలలోని సమస్యల మీద పరిష్కార మార్గాలను అన్వేషించాలని డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యంగా పాఠశాలలలో సరిపడా టాయిలెట్స్, మరుగుదొడ్లు లేకపోవడం, మంచి నీటి సదుపాయం లేకపోవడం, పరిశుభ్రమైన వాతావరణం లేకపోవడం, నాణ్యమైన ఆహారం అందించలేకపోవడం వంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు సంజయ్ గనాటే, ఎనుగంటి రాజు నేత,శథరత్ సింగ్ ఠాకూర్, జక్కలి రాజు యాదవ్, బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, చౌటుప్పల్ మండలాధ్యక్షుడు అశోక్, వీరారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి నాయకులు వీరయ్య, వెంకటేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూలై 22న భువనగిరిలో చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను విజయవంతం చేద్దాం

- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ
- విహెచ్పీఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో చేయూత పథకం క్రింద లబ్ది పొందుతున్న చేయూత పెన్షన్ దారులైన వికలాంగులకు పెన్షన్ 6000 చేయాలని,వృదులకు,వితంతువులకు, గీత కార్మికులకి, నేత కార్మికులకు, ఇతర చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచాలనే డిమాండ్ తో జూలై నెల 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణం లోని ఏఆర్ గార్డెన్స్ లో చేయూత పెన్షన్ దారుల సన్నాహక గర్జన సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు,చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు,ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచేస్తున్నారు. కావునా జిల్లాలోని ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో చేయూత పెన్షన్ దారులు తరలి రావాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పిలుపు నివ్వడం జరిగింది.ఈ సమావేశంలో వి ఎచ్ పి యస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్,ఎమ్మార్పియస్ మండల నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,వి ఎచ్ పి యస్ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్,వి ఎచ్ పి యస్ మండల ప్రధాన కార్యదర్శి జామ సుధాకర్,మందుల కృష్ణ, స్వామి యాదవ్,మల్లా రెడ్డి, నారాయణ, రాజయ్య, పాండు రెడ్డి, చంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలి

- ఆలేరులో రౌండ్ టేబుల్ సమావేశం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రమును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి అని కోరుతూ శనివారం రోజున రౌండ్ టేబుల్ సమావేశం. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఎండి సలీంల ప్రసంగంలో రెవెన్యూ డివిజన్ సాధించాలంటే ప్రజల భాగస్వామ్యం ఉండాలి.ఆలేరు అభివృద్ధి రెవెన్యూ డివిజన్ ఏర్పడితే ఏ విధంగా ఈ ప్రాంత అభివృద్ధి ఉంటుందో సమావేశంలో పాల్గొన్న నాయకులు వివరించారు. పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ డివిజన్ సాధన కొరకు కలిసి రావాలని కోరారు. సిపిఐ ఎంఎల్ నాయకులు ఆర్ జనార్ధన్, కళ్లెపు అడవయ్య, సిపిఐ నాయకులు చెక్క వెంకటేష్, సిపిఎం నాయకులు రమేష్,పాల్గొని సమావేశంలో సూచనలు అందజేశారు.

## కీచక టీచర్‌ను సహకరించిన ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్‌లను వెంటనే సస్పెండ్ చేయాలి

- లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్...




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 19:** మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలోని రీజినల్ కోఆర్డినేటర్ ఆఫీసులో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ రవీందర్ ను కలిసి బయ్యారం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సస్పెండ్ చేయాలని ఆర్ సి ఓ వినతి పత్రం అందజేయడం జరిగింది. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జిల్లాలో ఉన్నటువంటి ఐదు ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో దాదాపుగా 2500 మంది విద్యార్థినీ విద్యార్థులను తమ తల్లిదండ్రులు చదువు చెప్పే గురువులపై ఎంతో నమ్మకంతో గురుకుల పాఠశాలలో పంపించడం జరుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా డైట్ చార్జీ మంచి పౌష్టికాహారం అందిస్తుంది. ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పవలసిన గురువులు కీచకులుగా మారి అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఇట్టి విషయం గత రెండు నెలలు కావస్తున్నా కూడా పాఠశాల ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్ లు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ కీచక టీచర్కు మద్దతుగా నిలిచారు. దీంతో ఆగ్రహించిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ పోలీసు డిపార్ట్మెంట్ దరఖాస్తు చేసుకోగా విచారణ జరిపి జైలుకు పంపించడం జరిగింది. ఇటువంటి కీచక టీచర్కు సహకరించి, అతనిపై ఎటువంటి చర్యలు తీసుకొని ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, కేసముద్రం మండల అధ్యక్షుడు అజ్మీర బాలు నాయక్, మరిపెడ మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ప్రజల సొమ్మును కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో సాకుగా చేసుకుని పందికొక్కుల్లా తిని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న బిఆర్ఎస్ అగ్ర నాయకులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19:** కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక ముందుగానే చెప్పినట్టుగా కాళేశ్వరం పేరుతో ప్రజల సొమ్మును పందికొక్కుల్లా అందిన కాడికి దోచుకున్నారు అనేదానికి ఇది నిదర్శనం కాదా ? కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇంజనీర్లుగా పనిచేసిన ముగ్గురు దగ్గరే వెయ్యికోట్ల అక్రమ సొమ్ము ఈడి రైడిల్లో దొరుకుతే ఆ శాఖకు పనిచేసిన అప్పటి మంత్రి మరియు అప్పటి ముఖ్యమంత్రి ఆయన కుమారుడు దగ్గర ఎంత సొమ్ము అక్రమంగా దోచారు. తెలంగాణ ప్రజలు ఆలోచించాలి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన 18 నెలల్లోనే పేద ప్రజలకు రైతులకు మహిళలకు సబ్బండా వర్గాలకు లబ్ధి చేకూరుస్తూ రాష్ట్రాన్ని అప్పుల వారి నుండి కాపాడుతూ అభివృద్ధి పథంలో ప్రజరంజక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బలుపుతో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అన్ని స్కాముల్లో ఇరుక్కొని గురువింద నైజంతో బలుపు మాటలతో మేకపోతూ గాంభీర్యం ప్రదర్శిస్తూ ప్రజల ముందట ఏదో పత్తిత్తుల మన్నట్టు మాట్లాడుతున్న నాయకులను తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా చెంపపెట్టుల తగిన గుణపాఠం చెప్పడానికి తెలంగాణ ప్రజలు రెడీగా ఉన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని సభ్యతగా మాట్లాడు. అంతేగాని మీరు అధికారంలోకి వచ్చిన పదేళ్లలో భాషా ప్రావీణ్యం మొత్తం నాశనం చేశారు. కనీసం ఎవ్వరికి మర్యాద ఇవ్వకుండా సీసీటీవీ మాట్లాడాలో మిమ్మల్ని చూసి రేపు రాబోయే తరం కూడా నేర్చుకునేలా చేస్తున్నారు. ఇది మీ సభ్యతకే నిదర్శనం.ఆలేరు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు ముదిగొండ శ్రీకాంత్.

## సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా బిజెపి అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ సంధ్య రాణి మామ మరణించిన విషయం తెల్సి సందీప్ కుటుంబాన్ని శనివారం రోజున పరామర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా భాజపా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ యాదవ్, మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు కొంపల్లి గణేష్, దయ్యాల కుమారస్వామి, నర్సింగ్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీజేపీ షాద్ నగర్ పట్టణ శాఖ ఆవేదన



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 19:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో పలు సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ అధికారులు వాటిపై స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పరిణామాలపై బిజెపి షాద్ నగర్ పట్టణ శాఖ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విలేకరులు మరియు సోషల్ మీడియా మిత్రులు పలు సమస్యలను, మురికి కాల్వలు, మురుగునీటి ప్రవాహం, పాఠశాలల కనీస వసతుల కొరత, చెత్తతో నిండిపోయిన డంపింగ్ యార్డులు, పారిశుధ్య లోపాలు వంటి విషయాలను వరుసగా వెలుగు లోకి తీసుకొస్తున్నప్పటికీ, వాటిపై స్పందించాల్సిన మున్సిపల్ అధికారులు కేవలం ఆ వార్తలను చూసి పక్కన పెట్టడమే చేస్తూ, అవి కేవలం వార్తలకే పరిమితం అవుతున్నాయని చూస్తున్నట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రభుత్వం, అధికారుల వైఫల్యానికి నిదర్శనం. సమస్యలపై స్పందించాల్సిన బదులుగా, ఈ మధ్య కాలంలో కొంతమంది విలేకరులపై మౌఖికంగానో లేదా అభిప్రాయాల రూపంలో దాడులు చేయడం, వారిని నిందించడం వంటి చర్యలు సైతం చోటు చేసుకుంటుండడం బాధాకరమని షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

## ఎంపీ చామల చిత్రపటానికి యాదగిరిగుట్టలో పాలాభిషేకం

- ప్రశ్నించిండు విజయం సాధించిండు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19:** దాదాపు గత 10 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఘట్కేసర్ నుండి యాదగిరి గుట్ట వరకు ఎంఎంటిఎస్ రైలు సమస్యను పార్లమెంటులో కొట్లాడి మొత్తం 412 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వమే భరించే విధంగా ఒప్పించి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 100 కోట్లు మంజూరు చేపించిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి యాదగిరి గుట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం చేయడం జరిగింది.

## బొడిగె బిక్షపతి గౌడ్‌ని పరామర్శించిన సంజీవ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో మాజీ మండల కాంగ్రెసు పార్టీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి పరామర్శించారు.ఇటీవల అనారోగ్యం కారణంగా మూత్తిరెడ్డిగూడెంలోని వారి నివాసంలో డాక్టర్ల సలహా మేరకు బెడ్ రెస్ట్ తీసుకుంటున్న బొడిగె బిక్షపతి గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి వారి నివాసంలో కలిసి పరామర్శించి,వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెమూతల సంతోష్, సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, ఓర్సు యాదగిరి, పంతుల భూపాల్, మాజీ ఎంపీపీ వీసం వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజబోయిన రంజిత్, యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏకు సంతోష్ రెడ్డి, కళ్ళెం నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

**● హెచ్ఎం పల్లా వేణు మాధవరెడ్డి**

**తొలి అక్షరం/దంతాలపల్లి జులై 19:** టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చింతల సురేష్ మానస ఆర్థిక సహకారంతో వాల్య తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, నోట్ బుక్స్, పంపిణీ, అలాగె అతిథి భోజనం శనివారం రోజు దంతాలపల్లి మండలం వాల్య తండా ప్రాథమిక పాఠశాలలో టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పి లక్ష్మీ నరసింహారావు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సుమారు ఆరు వేల విలువగల టై ,బెల్టు, నోటుబుక్స్,స్టేషనరీ వస్తువులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుమాధవరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దంతాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పల్లా వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో టై, బెల్ట్, నోటుబుక్స్, స్టేషనరీ వస్తువులు అందించడం అభినందనీయమని, చిన్నారులు విద్యలో రాణించి, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. అటు తర్వాత విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. టీచర్స్ క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన సామాగ్రిని అందిస్తున్నామని, విద్యార్థులకు సామాగ్రి అందించిన చింతల సురేష్ మానసని అభినందించడం జరిగింది. పూర్వ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశలో ఉన్న విద్యార్థులంతా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చక్కటి విద్యను అభ్యసించడం వల్ల వారి భవిష్యత్ బాగుంటుందని, మంచి ఆదర్శవంతమైన పౌరులుగా పాఠశాల వారిని తీర్చిదిద్దుతుందని అన్నారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రియాంక మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా పాఠశాల విద్యార్థులకు టై బెల్టు నోటుబుక్స్ అతిథి భోజనం అందించడం అభినందనీయమని టీచర్స్ క్లబ్ కి ధన్యవాదాలు తెలిపారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చింతల మానస మాట్లాడుతూ తన పుట్టినరోజు విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. టీచర్స్ క్లబ్ కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి తోట రమేష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ రాయపెల్లి యాకయ్య, బిరుశెట్టి గూడెం ప్రధానోపాధ్యాయులు డి నగేష్, ఉపాధ్యాయులు బి.విజయ్, అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు

**● అందజేసిన చందా శోభారాణి ఎస్జిటి టీచర్**

**తొలి అక్షరం/నెక్కొండ జూలై 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ అప్పల్ రావుపేట పాఠశాల ఉపాధ్యాయురాలు నెక్కొండ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ అలంకానిపేట, పాఠశాలకు మరియు ఎంపీపీ ఎస్ వెంకటాపురం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, పుస్తకాల బ్యాగులను అందజేయడం జరిగినది. వారు ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు స్కూల్ బ్యాగులను అందజేయడం, టీ,షర్టులను అందజేయడం, ఇతర అవసరాల కోసం వారి వంతు సహాయం అందజేయడం జరుగుతున్నది. వారి అబ్బాయి అమెరికాలో ఉండి వారి అమ్మగారి తో ఇక్కడి పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద పిల్లలకు ఏదైనా చేయాలి అనే తపనతో ప్రతి విద్యా సంవత్సరం కొన్ని పాఠశాలలను ఎన్నుకొని ఆ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేయడం బ్యాగులను పంపిణీ చేయడం నోట్ బుక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని, వారి సేవాస్ఫూర్తి ఇలాగే కొనసాగుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు వారి వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలియజేస్తూ, ఇంకా ముందు ముందు ఏమైనా అవకాశం ఉంటే సహాయం చేస్తానని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెక్కొండ మండల ఎంఈఓ రత్నమాల విచ్చేసి వెంకటాపురం పాఠశాలలో మరియు అలంకానిపేట పాఠశాలలో బ్యాగులు విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక శ్రీనివాసు, రమా మేడం, లావణ్య మేడం, సధాకర్,కుమారస్వామి సిఆర్పి దేవేందర్,మరియు సీఆర్పీ రమేష్, అలంకానిపేటఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రేణుక మేడం సుధాకర్ రెడ్డి ,రవీందర్ సార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, చందా శోభారాణి లాగా సేవా దృక్పథం అందరికీ ఉండదు, అని ఉన్న కొద్ది మందిలో చందా శోభారాణి దాతృత్వ గుణం గొప్పదని వారి సేవా తత్పరతను కొనియాడారు. వారి శేష జీవితమంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వారి కుమారుడు ఇంకా ముందు ముందు ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని కొనియాడారు. పాక శ్రీనివాస్ మాట్లాడుతూ వెంకటాపురం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బ్యాగులు అందజేయాలని కోరగా వెంటనే స్పందించి నా వంతు సహాయంగా నేను బ్యాగులు అందజేస్తానని శోభారాణి మేడం వెంటనే ముందుకు వచ్చి మా వెంకటాపురం పాఠశాల పిల్లలకు సుమారు 20 వేల విలువ చేసే బ్యాగులను అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సహకరించిన వెంకటాపురం గ్రామస్తులకు కూడా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.







# స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఓటు మనకే అనే నినాదంతో బీసీలను గెలిపించుకోవాలి

- బీసీలందరూ విద్య ఉద్యోగ ఆర్థిక రంగాలలో రాణించాలి.... మానపాటి ప్రదీప్ కుమార్
- సబ్బండ కులాలు ఏకమై అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుంది: రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ
- తెలంగాణ బీసీ మహాసభ విస్తృత నిర్మాణంలో భాగంగా హైదరాబాదులో సమావేశం
- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్
- తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా రంగారెడ్డి జిల్లా కొత్తూరు గుండు ఆంజనేయులు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 19:** తెలంగాణ బీసీ మహాసభ విస్తృత నిర్మాణంలో భాగంగా హైదరాబాదులో సమావేశం'జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ హాజరయ్యారు. మానపాటి ప్రదీప్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నికల నిర్వహణ చేశారు .తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ చేతుల మీదుగా రాష్ట్ర కార్యదర్శిగా గుండు ఆంజనేయులు నియామక పత్రాన్ని అందుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా దేవేందర్ ను కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో మన ఓటు మనకే అనే నినాదంతో బీసీలను గెలిపించుకునే విధంగా అందరూ కృషి చేయాలని తద్వారా రాజ్యాధికారాన్ని సాధించుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బీసీలందరూ విద్య ఉద్యోగ ఆర్థిక రంగాలలో రాణించాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ మాట్లాడుతూ బీసీలలోని సబ్బండ కులాలు ఏకమై అందరూ కలిసికట్టుగా ఉన్నప్పుడే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా గుండు ఆంజనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు పూర్తి విశ్వాసంతో రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ బడుగు బలహీన వర్గాలకు బీసీలకు తన వంతు సేవ చేస్తూ బీసీ మహాసభ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిసి మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు బీసీ మహాసభ రాష్ట్రవ్యాప్తంగా కమిటీలు వేసి బీసీలు చైతన్యమయ్యే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కందమూరి బ్రహ్మయ్య , కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణాజీ , రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏ వీ ఎం శ్రీధర్ వర్మ , రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ , హరిప్రకాష్ గౌడ్ మంజుల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో మార్నింగ్ వాక్‌లో పాల్గొననున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)లో నేడు(తేదీ: 20/07/2025 ఆదివారం) ఉదయం 05:30గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు అభివృద్ధి పనుల పురోగతి పట్ల లబ్ధిదారులను మార్నింగ్ వాక్ లో వివరాలను అడిగి తెలుకోనున్నారు. కావునా పట్టణ కాంగ్రెస్ పార్టీ తాజామాజి ప్రజా ప్రతినిధులు,మార్కెట్ డైరెక్టర్లు, బూత్ ఎన్రోలర్ లు, అనుబంధ సంఘాలు బీసీ ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సెల్, కార్మిక సంఘాలు, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు మరియు అభిమానులు అందరూ సమయానికి రావాలని పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పోతగానీ మల్లేశం గౌడ్ కోరుతున్నారు.

## వసతి గృహాలు తనిఖీ చేసిన తహసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ రాధిక





**తొలి అక్షరం/నర్సింహులపేట, జులై. 19:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రం లోని ఎస్సీ మరియు బిసి బాలుర వసతి గృహాలను తహసీల్దార్ జి. రమేష్ బాబు, ఎంపిడిఓ రాధిక కలిసి తనిఖీ చేశారు. వసతి గృహాలలోని మౌలిక వసతులను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్టోర్ రూములలో వున్న నిత్యావసర వస్తువులను సైతం పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం వంటలను పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. కష్ట పడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, విద్యార్థులకు హాస్టల్లో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ తదితరులు ఉన్నారు.

## హోన్య నాయక్‌కి మాజీ ఎమ్మెల్యే అంజన్న పరామర్శ



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 19:** ఇటీవల ప్రమాదానికి గురైన కిషన్ నగర్ మాజీ సర్పంచ్ హోన్య నాయక్ ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు వారి స్వగృహంలో పరామర్శించారు. వారి యోగ క్షేమలు అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వారి వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, నాయకులు గుండు అశోక్, వెంకటేష్ గుప్తా, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయం ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాలి

● టీజేయూ జిల్లా అధ్యక్షుడికి విన్నవించిన ఆత్మకూరు(ఎం)మండల టీజేయూ అధ్యక్షుడు గడ్డం నాగరాజు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాని ఆత్మకూరు(ఎం)మండల టీ జే యూ అధ్యక్షులు గడ్డం నాగరాజు , గుర్రం మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా గడ్డం నాగరాజు మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో వివిధ దిన పత్రికలలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంతరావుల దృష్టికి తెసుకెళ్లాలని కోరారు . ఆత్మకూరు(ఎం)మండల వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీర్ల ఐలయ్యకి , కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న , టీ జే యూ జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ , మొహమ్మద్ నబి, తదితరులు పాల్గొన్నారు .

## తాజ్ పూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమా ల్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని హెచ్ఎండిఏ నిధుల ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయలకు సంబంధించి సిసి రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వరిగంటి ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచులు వరిగంటి నాగయ్య గౌడ్, బొమ్మరపు బాల్ రాజు, మాజీ ఉపసర్పంచ్ కోట సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు బొమ్మారపు కొండల్, బాంద్ర చంద్రమౌళి, రాంపల్లి ఉప్పలయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెసు అద్యక్షులు చిక్కుల వెంకటేష్, వివిధ మండల నాయకులు మరియు గ్రామ నాయకులు వరిగంటి బాలయ్య గౌడ్, గుండ్లపల్లి కృష్ణ, బిక్షపతి, మల్లేష్ రఫీ,అన్వార్, యాకుబ్, శ్రీనివాస్, ఆంజనేయులు, భాను, అఖిల్ , చరణ్ మల్లికార్జున్, గణేష్ మరియు గ్రామ ప్రజలు, మహిళలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు , తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిడి హరికృష్ణనీ కలిసిన మీరా సంగీత మండలి బృందం





తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి సైదులు),జూలై19: మీరా సంగీత మండలి బృందం తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సమావేశంలో మండలి భవిష్యత్ కార్యక్రమాలు, ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు.ఈ భేటీలో సాంప్రదాయ,భక్తి సంగీతాన్ని ప్రోత్సహించడం, సాంస్కృతిక విస్తరణకు బలం చేకూర్చడం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు.అంతేకాకుండా, భాషా సాంస్కృతిక శాఖతో కలిసి భవిష్యత్తులో నిర్వహించబోయే కార్యక్రమాలపై సంయుక్త కార్యాచరణ గురించి కూడా చర్చించారు.ఈ సమావేశంలో మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు, సెక్రటరీ గుమ్మడి జనార్ధన్, కోశాధికారి నాగ నారాయణ, కార్యవర్గ సభ్యులు ముసిపట్ల సురేష్, ఇందారం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ చర్చలు సాంస్కృతిక రంగంలో మీరా సంగీత మండలి మరింత చురుకైన పాత్ర పోషించడానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సురభి పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు



తొలి అక్షరం/గంగాధర, జూలై 19: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో సురభి పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణతో హాజరయ్యారు. అమ్మవారికి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కొలాటం, తెలంగాణ జానపద నృత్యాలు, పాటలతో కార్యక్రమం చాలా రంజుగా సాగింది. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ వేడుకలు మా సంస్కృతిని, సంప్రదాయాలను గుర్తు చేస్తూ అందరికి ఆనందాన్ని కలిగించాయి. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిప్ప వీరేశం, డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సార్ విజ్ఞాన జ్యోతి ఎంతో మందికి మార్గదర్శకులు

● డాక్టర్ వై. ఉపేందర్

● ప్రముఖ విద్యావేత్త అలవాల రాములు అంత్యక్రియలు

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై19: సార్ విజ్ఞాన జ్యోతి ఎంతో మందికి మార్గదర్శకులు అని డాక్టర్ వై. ఉపేందర్ అన్నారు.పెద్దముప్పారం గ్రామ ప్రజలు తమ ప్రముఖ విద్యావేత్త దివంగత అలవాల రాములు కి కన్నీటి వీడ్కోలు పలికారు.ఆయన పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.ఆయనకు నివాళులర్పించిన వారిలో సన్నిహితులు, మిత్రులు డాక్టర్ వై. ఉపేందర్, డాక్టర్ శ్రీకాంత్ లతో పాటు జగదీశ్వర్, నటరాజ్ ఉన్నారు.వారు దివంగత ఆత్మకు నివాళులర్పించి రాములు కుమారులు డాక్టర్ విజయ్,అజయ్ ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ వై. ఉపేందర్ మాట్లాడుతూ.... విద్యకు, సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి అని అన్నారు. రాములు ఆత్మకు సద్గతి కలగాలని హాజరైన వారంతా ప్రార్థించారు. ఆయన మరణం పట్ల తమ తీవ్ర దుఃఖాన్ని వ్యక్తం చేశారు.నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడిగా వ్యక్తిగా ఆయనను గుర్తుంచుకున్న చాలా మందికి ఆయన మరణం ఒక శకానికి ముగింపు పలికింది.



## అన్ని వసతి గృహాలలో ప్రత్యేక అధికారులు ఫుడ్,సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ బ్యూరో జూలై 19: జిల్లాలోని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఫుడ్, సానిటేషన్, హెల్త్, విద్య నైపుణ్యత, మానసిక వికాసం, తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ ద్వారా తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు, అందులో భాగంగా ఈరోజు ఉదయం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ప్రతి వసతి గృహానికి ఒక అధికారి నియమించి ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన అన్నారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెలో ప్రకారం పిల్లలకు రుచికరమైన పౌష్టిక ఆహారం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం స్నాక్స్, తదితర అన్ని సౌకర్యాలు అందుతున్నాయో లేవో తనిఖీ చేయాలన్నారు, వసతి గృహాల పరిసర ప్రాంతాలలో ప్రతినిత్యం సానీటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య నివేదికలు పరీక్షలు నిర్వహించి సిద్ధం చేయాలని సూచించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు,వసతి గృహాలలో వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు, విద్య నైపుణ్యత పెంపొందించడం కోసం ప్రభుత్వం కల్పించిన డిజిటల్ క్లాసులు, ఏఐ ద్వారా విద్య బోధనలు వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అవన్నీ ప్రతి వసతి గృహాలు, విద్యాసంస్థలలో అమలు చేయాలని, ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరచడానికి తీసుకోవలసిన చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన సూచించారు, పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలని అవసరం అయిన చోట మానసిక నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని, తద్వారా పిల్లలు ఉన్నతమైన స్థాయిలో రావడం కోసం దోహదపడతాయని ఆయన సూచించారు, జిల్లా స్థాయి అధికారులు అందరూ వారికి కేటాయించిన వసతి గృహాలలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు, పై ఐదు అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఏలాంటి నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా పకడ్బందీగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు

## ఎమ్మెల్యే కుంభంకు వినతి పత్రం అందజేసిన తాజ్పూర్ గ్రామస్తులు



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా, బ్యూరో,జూలై 19: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామస్తులు శ్రీ శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని గ్రామంలో ఎవరి ప్రమేయం లేకుండా దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీని వేశారని అట్టి కమిటీని రద్దు చేయాలని తాజ్పూర్ గ్రామస్తులు మరియు బి ఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎవరికి తెలవకుండా ఎవరి ప్రమేయం లేకుండా శ్రీ శ్రీ లింగేశ్వర స్వామి దేవాలయం కమిటీని వెయ్యడం చాలా దారుణమని అన్నారు.ఈ కమిటీని తక్షణమే రద్దుచేసి గ్రామంలోని అందరి అభిప్రాయం తీసుకొని నూతన కమిటీని వేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, గిరిబాబు మైసయ్య, వెంకటేష్, గోవర్ధన్, కిరణ్, సందీప్, రామకృష్ణ, మధు,కృష్ణ రాములు, నరసింహ రాజు, కొండల్, భాస్కర్, మహేష్, నరసింహ, రమేష్, బాలయ్య, పోచయ్య, శంకరయ్య, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువజన మండలులకు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు పోలీస్ అసోసియేషన్ సన్మానం

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 19: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం రోజున నూతనంగా ఎన్నికైనటువంటి నేతాజీ యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు దొంతరబోయిన మురళి కృష్ణ, యాస మహేందర్ రెడ్డి మరియు శివాజీ యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు మజ్జిగ నరేష్, తొండల అనిల్ గౌడ్ లకు పోలీస్ అసోసియేషన్ ఆత్మకూరు(ఎం)వారిచే సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా పోలీస్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ నేతాజీ,శివాజీ యువజన మండలి సభ్యులు గ్రామంలో యువకులకు ఆదర్శప్రాయంగా ఉంటూ పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల స్వామి, సభ్యులు ఆరే వెంకన్న, తవిటి మచ్చగిరి, మజ్జిగ లెనిన్, మాజీ నేతాజీ అధ్యక్షులు దొంతర బోయిన భాస్కర్, పోతగాని మల్లేష్, శివాజీ మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.






# ప్రస్తుతం ఫోకస్ మొత్తం సినిమాలపైనే

టాలీవుడ్ లో అతి తక్కువ కాలంలో స్టార్ గా ఎదిగిన హీరోయిన్ శ్రీలీల. అద్భుతమైన నటన, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో భారీ ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. వరుస సినిమాలతో దూసుకుపోతోంది. బాలీవుడ్ లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి అంశాలపై శ్రీలీల ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ప్రస్తుతం తన వయసు 24 సంవత్సరాలు మాత్రమేనని... 30 ఏళ్లు వచ్చేంత వరకు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదని శ్రీలీల తెలిపింది. ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం సినిమాలపైనే ఉందని చెప్పింది. ప్రైవేట్ లైఫ్ గురించి ఆలోచించేందుకు తనకు సమయం లేదని తెలిపింది. తాను నిజంగా రిలేషన్ లో ఉంటే... అమ్మ తమతో ఉండగలదా అని ప్రశ్నించింది. అమెరికా వెళ్లినప్పుడు కూడా అమ్మ తనతోనే ఉంటుందని తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో తాను ఎవరితో ప్రేమలో పడగలనని ప్రశ్నించారు. ప్రస్తుతం తనకు పెద్ద సినిమాలు వస్తున్నాయని తెలిపింది. ప్రేక్షకుల అభిమానం పొందడమే తన లక్ష్యమని చెప్పింది.

## రామయాణలో పనిచేయడం గర్వంగా ఉంది

### హన్స్ జిమ్మర్‌తో కలిసి సంగీతం అందిస్తున్న రహమాన్




నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్టర్న్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.

## అందం కోసం శస్త్ర చికిత్సలు

అందం పెంచే శస్త్ర చికిత్సలు చేయించుకునేందుకు నటీమణులు వెనకాడటం లేదు. నాటి మేటి కథానాయిక శ్రీదేవి మొదలు నేటితరం నటీమణుల్లో చాలా మంది తమ అందాన్ని పెంచుకునేందుకు అవసరమైన సర్జరీలు చేయించుకున్నారు. ఇప్పుడు శ్రీదేవి నటవారసురాలు ఖుషీ కపూర్ కూడా దీనిపై నిజాయితీగా మాట్లాడటం ఆకర్షించింది. తాను అందం పెంచుకునేందుకు, మరింత ఉత్తమంగా కనిపించేందుకు శస్త్ర చికిత్సలు చేయించుకున్నానని ఖుషి నిజాయితీగా అంగీకరించింది. నేను ఏం చేసానో దానిని నిజాయితీగా ఒప్పుకుంటాను... బహిరంగంగా మాట్లాడతాను! అని చెప్పింది ఖుషి. ఎవరైనా ఏదైనా చేయాలి అనుకుంటే, అది వారి ఇష్టం. తమకు సూటయ్యేది చేయాలి అని కూడా ఖుషీ పేర్కొంది. అందం అవాస్తవంగా ఉంటే దాని ప్రభావం యువతరంపై పడుతుంది. నేను ఇంత అందంగా ఎందుకు కనిపించడం లేదు! అని కూడా కలత చెందుతారు.. అని ఖుషీ పేర్కొంది. అయినా ప్రజలంతా ప్లాస్టిక్ సర్జనీ అని పిలుస్తారనే భయం.. నేను దేనినీ పట్టించుకోను.. అదేమంత పెద్ద విషయం కాదు అని కూడా ఖుషీ గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. ప్లాస్టిక్ సర్జనీ అనే పదం అవమానం. బయటకు వస్తే ద్వేషిస్తారని భయపడతారు.. కానీ ఇదేమీ తప్పు కాదని నేను భావిస్తాను అని ఖుషీ పేర్కొంది. అయితే సర్జరీలు అన్ని సమయాల్లో అందరికీ వర్కవుట్ కావు. అందం పెంచే మందుల తోను ప్రమాదం ఉందని ఇటీవలే అకస్మాత్తుగా మరణించిన నటి షెఫాలి జరివాలా ఉదంతం వెల్లడించింది.





## తెలుగు ప్రేక్షకులందరికీ నా పాదాభివందనాలు: కిరీటి రెడ్డి

పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయమైన చిత్రం జూనియర్. నిన్న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీలీల, జెనిలియా డిసౌజా, రవిచంద్రన్, రావు రమేశ్, అచ్యుత్ రావు తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి రాధాకృష్ణారెడ్డి దర్శకత్వం వహించారు. సాయి శివానీ సమర్పణలో వరాహి చలన చిత్ర, సాయి కొర్రపాటి ప్రొడక్షన్ బ్యానర్‌లపై రజనీ కొర్రపాటి నిర్మించారు. తెలుగుతో పాటు కన్నడ భాషలో ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఈ సినిమాకు తెలుగులో మంచి ఆదరణ లభించడంతో తెలుగు ప్రేక్షకులకు కిరీటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక పోస్టు పెట్టారు. "తెలుగు ప్రేక్షకులందరికీ నా పాదాభివందనాలు. 'జూనియర్'కు వస్తున్న ప్రేమ, ఆదరణను చూస్తుంటే నాకు ఎంతో ఆనందంగా ఉంది. మేము ఎంతో నిజాయితీగా, హృదయపూర్వకంగా ఈ సినిమాను తీశాం. మీకు మంచి సినిమాలు అందించడానికి మేము ఎల్లప్పుడూ శ్రమిస్తూనే ఉంటాం. మీ ప్రేమ, ఆశీర్వాదం ఎప్పటికీ ఇలానే కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను" అంటూ కిరీటి తన పోస్టులో రాసుకొచ్చారు.

## ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

### హరిహర వీరమల్లుపై నిర్మత ఎఎం రత్నం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.



## డ్రాగన్ బ్యూటీ.. అగ్గిరాజేసే అందం..!

ఒక్క సినిమా హిట్టు పడితే చాలు సినీ పరిశ్రమలో తమ ఫేట్ మారిపోతుంది. అప్పటిదాకా సినిమాలు చేసినా కూడా ఒక్క హిట్ సినిమా వల్ల డజన్ల కొద్దీ ఛాన్స్ లు వస్తుంటాయి. ప్రస్తుతం ఇలాంటి ఫేజ్ లోనే ఉంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే సినిమాలు చేస్తున్నా కూడా అమ్మడు అంతగా పాపులర్ అవ్వలేదు. తెలుగులో ఆల్రెడీ శ్రీవిష్ణుతో అల్లూరి సినిమా చేసింది కయదు లోహార్. ఆ టైంలో అమ్మడిని అసలు ఎవరు పట్టించుకోలేదు. కానీ ప్రదీప్ రంగనాథ్ డ్రాగన్ సినిమా రిలీజైన దగ్గర నుంచి కయదు కనిపిస్తే చాలు హడావిడి చేస్తున్నారు. కయదుకి వచ్చిన ఈ క్రేజ్ ఆమెకు వరుస అవకాశాలు వచ్చేలా చేస్తున్నాయి. డ్రాగన్ సినిమాలో కయదు గ్లామర్ షో కుర్రాళ్లని ఎట్రాక్ట్ చేసింది. కయదు తెలుగులో కూడా మంచి క్రేజ్ సంపాదించింది. ప్రస్తుతం అమ్మడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో నటిస్తుంది. రవితెజ అనార్కలిలో కూడా ఉందని టాక్. ఐతే ఎలాగు సినిమా ఆఫర్లతో సూపర్ జోష్ లో ఉన్న కయదు అది చాలదు అన్నట్టుగా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా అదరగొట్టేస్తుంది. అమ్మడి ఫోటో షూట్స్ ఇలా షేర్ చేస్తే అలా వైరల్ అవుతున్నాయి. లేటెస్ట్ గా కయదు లోహర్ చంకీల డ్రెస్ లో తళతళ మెరుస్తుంది. ఈ ఫోటో షూట్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అగ్గి రాజేస్తున్న అందం.. గుండెల్ని గుచ్చేసే చూపులతో కయదు హృదయాలను మెలిపెట్టేస్తుందని చెప్పొచ్చు. డ్రాగన్ ఒక్క హిట్ తోనే అమ్మడు ఈ రేంజ్ పాపులారిటీ సంపాధించగా ఇక నెక్స్ట్ అమ్మడి ఖాతాలో మరో హిట్ పడితే మాత్రం ఇక తిరుగు లేని క్రేజ్ తెచ్చుకునేలా ఉంది. తెలుగులో మాత్రం కయదుకి మంచి బజ్ ఏర్పడింది.